# ఆంధ్రపత్రిక



రణ్యము, బదరికావనము, కాంచీపురము, శ్రీమహాలక్ష్మి, భూదేవి, అనిళాదేవిసమేతముగా శ్రీవేంకటేశ్వర నామమును ధరించి ఆది శేషునకు యిచ్చిన వరము ప్రకారము శేషాద్రి యందు స్వయంవ్యక్తముగానివసించియుండిదుష్టులగురాక్షసాదులను సంహరించుచు సాధుజనులను, భక్తులను రక్షించుచు కలౌ వేంకటేశ్వరా అను ఆర్యోక్తిననుసరించి అన్ని యుగములందును ప్రజలనుకాపాడుచు భక్తవత్సలుడననిన్ని, ఆపదబాంధవుడనిన్ని, దరిద్ర దుఃఖసంహారుడనిన్ని ప్రజల చేత స్తోత్రాదులను జేయించుకొనుచు ప్రత్యక్షదైవమై మానవలోకమును కాపాడుచుండెను. ఈవిధముగా శ్రీమహావిష్ణువు వేంకటేశ్వరనామమునుదాల్చి దస్యాదులను, మ్లేచ్ఛులను, రాక్షసులను సంహరించుచు ధర్మమార్గానువర్తులగు మానవులనుకాపాడుచుండుటవలనరాక్షసాదులగుదుర్మార్గులు గ్రామదులమీదకువచ్చి ప్రజలను బాధించుటకు శక్యము గాక రంధ్రాన్వేషణముజేయుచు కాలముకొరకు నిరీక్షించుచుండిరి.

## మ్లేచ్ఛుడైన బ్రాహ్మణుని వృత్తాంతము

శౌనకాది మహామునులారా! శ్రీ వేంకటేశ్వరస్వామి మ్లేచ్ఛకన్యకను వరించినవృత్తాంతమునుజెప్పెదవినుడు. అకాలమునందు గౌతమీనదీతీరమునందు సోమప్రభాకరమను ఒక గ్రామముకలదు. ఆగ్రామ సమీపమునందు బ్రాహ్మణాగ్రహారముగలదు. ఆ గ్రామమునందుగల బ్రాహ్మణులు వేదాధ్యయన సంపన్నులున్ను, షట్‌శాస్త్ర పండితులున్ను, నిత్య

కర్మానుష్ఠాన సంపన్నులున్ను, అతిథి అభ్యాగతులను ఆదరించుచు పాడిపంటలతోను, సిరిసంపదలతోను సుఖముగా జీవించుచుండిరి. ఆగ్రామమునందు నారాయణశర్మయను బ్రాహ్మణుడు సోమాబాయియను భార్యగలవాడై పండితుండై సుఖంబుగా కాలము గడుపుచుండెను, ఈవిధముగా చాలా కాలము గడచినపిమ్మట ఆదంపతులకు ఒకపుత్రుడుగలిగెను. ఆదంపతులకు చాలాకాలమునకు పుత్రుడు గలుగుటవలన ఆనందమునుపొంది రామశర్మయనినామధేయమునుజేయించి కాలక్రమమున అన్నప్రాశన, కేశఖండన, అక్షరాభ్యాసాదులను జేయించి చదివించుచుండగా గర్భాష్టమి సంప్రాప్తమయ్యెను ఆగర్భాష్టమియందు యథావిధిగా ఉపనయనము జేయించి వేదశాస్త్రములను గురువులవలన జెప్పించుచు తమ కుమారుడు రామశర్మయొక్క బుద్ధికుశలతకు ఆనందమును పొందుచుండిరి, ఈవిధముగా కొంతకాలము జరిగిన పిమ్మట ఆబాలుని తల్లిదండ్రులు వ్యాధిగ్రస్తులై తమకుమారుడు రామశర్మను, తన గృహ భూవస్తువాహనాదులను మేనమామలకు వప్పగించి స్వర్గపట్టణమునకు వెళ్ళిపోయిరి.

రామశర్మ మేనమామలు భూవసతాదులను ఆక్రమించుకొని రామశర్మకు వేదాదులనుజెప్పించక, ఆదరించక, అసూయగలవారలై ఆరామశర్మను మూర్ఖుడనిన్ని, దుర్మార్గడనిన్ని, కామాంధుడనిన్ని దూషించుచుండిరి. రామశర్మ బాల్యమువలనను, దుష్టసహవాసమువల్లనున్ను, స్వేచ్ఛగా తిరుగుచుండగా ఇరువదిసంవత్సరములు ప్రాయమువచ్చెను. రామశర్మ మేనమామలు అనాదరణజేయుటయు, రామశర్మ

చదువుకొనక దుష్టసహవాసముగః వాడై తిరుగుచుండుటయు ఆ అగ్రహారమునందుగల బంధువర్గాదులవారలు యెన్ని పర్యాయములు జెప్పినను వినక రామశర్మ తిరుగుచుండుటను జూచి బంధుమిత్రాది వర్గములవారు విచారించి ఒకనాటి కాలమునందు వీరలందరునుకలసి రామశర్మను పిలచి— "ఓ రామశర్మా! నీవు వేదాది శాస్త్రములను అభ్యసించకుండా కాలమును వృధాగా గడుపుచుంటివి. కాలము వృధాగా పోవుటవలన నీకు మేలుగలుగదు.

శ్లో॥ జలబిందు నిపాతేన క్రమశః పూర్వతేఘటః
సహేతుక సర్వవిద్యానాం ధర్మస్యచ ధనస్యచ.

అని జెప్పబడియున్నది. అనగా ; ఒక్కొక్క నీటిబిందువును కడవలో బోయుచుండుటవలన క్రమముగా ఆకడవ నీటితో నిండునటుల విద్యా ధనములను క్రమముగా అభ్యసించుచు సంపాదించుచున్నయెడల క్రమముగాపండితుడును, ధనవంతుడును అగునని జెప్పబడియున్నది. అటువంటి కాలమునునీవు వృధాగా పోగొట్టుకొనుచున్నావు. నీవు చదువుకొనక తిరుగుచుండుటవలనవిద్యావిహీనుడవనిన్ని, మూర్ఖుడవనిన్ని పిలువబడుచుందువు. విద్యాధనహీనులను యెవరును ఆదరించరు. నీవు పండితపుత్రుండవయ్యును విద్య నేర్చుకొనక పోవుటవలన పెద్దవాడవైనపిమ్మట నిన్ను అందరును తృణముగా జూతురు. ఇంత వయస్సు వచ్చిన పిమ్మట విద్యలభించదని సంశయము జెందకుము. విద్యను, ధనమును సంపాదించుటకు వయస్సుతో నియమములేదు. మంచినడవడి, బుద్ధికుశలతల

వలన ఈ రెండును సులభముగా సంపాదించవచ్చును" అని వారందరును అనేక ఉపమానవాక్యములతో జెప్పగా రామశర్మ దురభిమానముగలవాడయ్యును, శాంతముగా—"బంధుమిత్రాదులారా! నేను మీరు జెప్పిన ప్రకారముగా కాశీ క్షేత్రమునకువెళ్ళి శ్రీ అన్నపూర్ణా విశ్వేశ్వరులను సేవించుచు, విద్యాదుల నభ్యసించి మీదర్శనమునకు వచ్చెద" నని జెప్పి మేనమామలతోను, మేనత్తలతోను జెప్పి మంచి ముహూర్తమునందుబయలుదేరి కాశీమహాక్షేత్రమునకువెళ్ళి పండితులవలనవిద్యాదులనునభ్యసించుచు ఒకఅనాధ్యాయ కాలమునందుశ్రీవిశ్వేశ్వరుని ఆలయమునకుఉత్తర మందున్న ద్వారభాగమునందు గూర్చుండి ఆ ద్వారమువొుక్క పైభాగమందుగల రాతిమీదను లిఖింపబడియున్న శాసనమును ఈ విధముగా జదువుకొనెను.

"ఏమానవుడుగాని ఈ కాశీ గంగను తీసుకొనివెళ్ళి రామేశ్వరమందు నివసించియున్న రామేశ్వరునకు అభిషేకముజేసి అచ్చటి సేతుజలమును తీసుకొనివచ్చి శ్రీ విశ్వేశ్వరుడనైన నాకు విఘ్నములులేక మూడు పర్యాయములు సేతుజలమును అభిషేకంజేసినవారలకు నేను ప్రత్యక్షమై వారు అడిగిన వరముల నిచ్చెదను"

అని వ్రాయంబడియున్న శాసనమును జదువుకొని సంతోషమునుబొంది విధ్యాధనములను శ్రీవిశ్వేశ్వరునివలన పొందవచ్చునని తలంచి వెంటనే కాశీ కావిడినిగట్టి రామేశ్వరస్వామికి అభిషేకమును జేయుటకు గంగాజలమును తీసుకొని

వెళ్ళి రామేశ్వరము వెళ్ళి స్వామికి అభిషేకమును జేసి సేతు జలమును తీసుకొని కాశీవచ్చి శ్రీ విశ్వేశ్వరునకు అభిషేక మునుజేసి తిరుగా శ్రీ గంగను దీసుకొని రామేశ్వరము వెళ్ళి రామేశ్వర స్వామికి అభిషేకముజేసి సేతుజలమును శ్రీ విశ్వే శ్వరునకు అభిషేకము జేయుచు ఈవిధముగా మూడు పర్యాయ ములు గంగాజలమును రామేశ్వరస్వామికి అభిషేకమునుజేసి విశ్వేశ్వరునకు రెండుపర్యాయములు నిర్విఘ్నముగా సేతు జలమును అభిషేకముజేసి మూడవపర్యాయము సేతుజల మును దెచ్చుచుండగా రామశర్మ భుజమునందుగల కాశీ కావిడి జారి క్రిందపడి సేతుజలము నేలపాలయ్యెను. ఈవిధ ముగా సేతుజలము పోవుటకు రామశర్మ విచారమునుపొంది తిరుగా రామేశ్వరమునకు వెళ్ళి సేతుజలమును దెచ్చుచుండగా కాశీక్షేత్రము జేరగానే కావిడిజారి క్రిందపడి సేతుజలము కారి పోయెను. తిరుగా రామశర్మ రామేశ్వరము వెళ్ళి కావడిని జాగ్రత్తగా భుజమునుండి జారకుండులాగున భుజమునకుగట్టి బయలుదేరివచ్చి కాశీ విశ్వేశ్వరుని ఆలయములోనికి ప్రవే శించగానే కావిడి విరిగి క్రిందపడి సేతుజలము క్రిందనుపొర్లి పోయెను. ఈవిధముగా మూడుపర్యాయములు అభిషేకము జేయుటకు విఘ్నములు గలుగుచుండుటవలన విచారమును, కోపమును గలవాడై గర్భగుడిలో అర్చకాదులు లేనిసమయ మునుజూచి కావడికి కట్టిన కర్రనుదీసి పైకియెత్తి-"ఓ విశ్వే శ్వరా! నీవు వ్రాసిన శాసనమునుజూచి నీదర్శనమునుజేసి నీవలన వరములను పొందవచ్చుననెడు సంతోషముతో వ్యయప్రయాసలకు సహించి రెండుపర్యాయములు సేతు

జలమును అభిషేకమునుజేసితిని. మూడవపర్యాయము సేతు జలమును దెచ్చుచుండగా మధ్యమార్గమునందే సేతుజలము వృధాగా పోవుచున్నది. ఈవిఘ్నములకు నీవే కారకుడవు. మూడవపర్యాయము అభిషేకము జేసినయెడల నాకు వరములనా యున్వవలసివచ్చుననెడి తలంపుతో నాకు విఘ్నములను జేయుచున్నావు. నీవు వ్రాసిన శాసనము ప్రకారం నాకు వరములను యిచ్చెదవా ? లేక ఈకర్రతో నీబుర్ర బద్ద లగునట్లు పగులకొట్టి నాబుర్ర పగులకొట్టుకొని చచ్చెదన"ని జెప్పి కర్రతో కొట్టబోవగా అశరీరవాక్కున— "ఓ రామ శర్మా ! నేను నీకు రెండవజన్మంబున చక్రవర్తినిగా జేయు టకు తలంచితిని. నేను ఈ కాలమునందు ప్రత్యక్షమై వరమును యిచ్చుట తగదు. నన్ను వృధాగాకొట్టక యింటికి పోయి సుఖముగా నుండుమ " ని జెప్పెను. విశ్వేశ్వరుడు అశరీరవాక్కున జెప్పిన మాటలను రామశర్మవిని-" పర మేశ్వరా! నన్ను రెండవజన్మమునందు చక్రవర్తిగా జేయుదు నని జెప్పితివి. అటులనే నాకు వరమును యిమ్ము " అని జెప్పి తాను తిన్నగా మణికర్ణి కాఘట్టమునకువెళ్ళి గంగా మహానదిలో అనుష్టానాదులను నెరవేర్చుకొనుచున్న శంకర గోవిందాచార్యులువారని ప్రసిద్ధిని పొందియున్న స్వాముల వారి (యతీశ్వరుడు) సన్నిధివెళ్ళి — "స్వామీ ! నాకు అతురసన్యాసము యిప్పించవలసినద '' ని ప్రార్ధించెను. స్వాములవారు రామశర్మ ప్రార్ధించుటనువిని కరుణగలవారై రామశర్మకు వెంటనే ఆతురసన్యాస ముపదేశముజేసి కాషా యాంబరములను, దండకమండలమునుయిచ్చి ఆశీర్వదించి

పంపించివేసెను. రామశర్మ ఆతురసన్యాసాశ్రమమునుస్వీక రించి తిన్నగా విశ్వేశ్వరుని సన్నిధికివెళ్ళి-" ఓ విశ్వేశ్వర స్వామి ! నాకు రెండవజన్మవచ్చినది. గావున నీవు జెప్పిన విధముగా వరమును యివ్వవలసిన '' దని ప్రార్థించెను. ఆమాటలను విశ్వేశ్వరుడువినిఆశ్చర్యముపొంది-"ఓద్విజుడా! నీవు నావలన బలవంతముగా వరమును పొందుచున్నావు. నీవు దండమును, కమండలమును గంగానదిలో పారవైచి ఈ గంగాప్రవాహమునకు యెదురుగా తీరముననే కొంత దూరము వెళ్లుము. అచ్చట ఒక మర్రివృక్షము గలదు. అవృక్షముక్రింద గూర్చుండియుండుము. పిమ్మట నీకు రాజ యోగము పట్టును'' అని జెప్పి పంపించివేసెను.

## రామశర్మకు రాజయోగము పట్టుట

రామశర్మ శ్రీపార్వతీ పరమేశ్వరుడైన విశ్వేశ్వరుడు జెప్పిన వాక్యములనువిని ఆనందమునుపొంది బయలుదేరివెళ్ళిగంగా నదిలో దండకమండలమును పడవైచి తిన్నగా గంగానది గట్టున బయలుదేరివెళ్ళి ఆగంగమహానదీ తీరమునందుగల మర్రిచెట్టునుజూచి సంతోషించి ఆ చెట్టు మొదటిభాగము నందు విశ్రమించి గూర్చుండియుండెను.

## రామశర్మ గజనీమహమ్మదని ఖ్యాతిపొందుట

ఆ గంగానదీ తీరమునకు కొంతదూరములో మహమ్మ దీయుల రాజ్యము గలదు. అరాజ్యమును మహమ్మదీయులే పరిపాలన జేయుచుండిరి అరాజ్యమును పరిపాలన జేయు

రాజులను సుల్తానులని పిలువబడుచుండిరి. ఆసుల్తాను మరణించినపిమ్మటవంశపరంపరహక్కులులేకపట్టపుటేనుగునకు బంగారుకలశముతోనీరును. పుష్పమాలను యిచ్చి మంత్రులు, సేనానాయకులు, సామంతరాజులు, పురమునందుగలగొప్ప ధనవంతులైన మ్లేచ్ఛులు సభామందిరమునందు ఆసీనులై యుండి ఆ యేనుగుతో --" ఓ కరిరాజమా! నీవు ఈసభామందిరమునందు ఆసీనులై యున్నవారిలో సుల్తానుపదవిని జేయగల ఒకరిని నీవు యెన్నుకొనుము '' అని జెప్పివదలెదరు. ఆ యేనుగు సుల్తానుపదవిని నిర్వహించగల సమర్థుని కనుగొని కలశోదకము శిరస్సునందుపోసి పుష్పమాలను కంఠమునందువేసి అతనిని తనతొండముతోయెత్తి తనకుంభస్థలమునందు గూర్చుండబెట్టుకొనును. ఆయేనుగుచేత ఎన్నుకొనబడినవాడే ఆదేశములకు సుల్తాను అని పిలువబడుచు దేశమును ప్రజలను పాలించుచుండెడి ఆచారము గలదు. ఆ మహమ్మదీయ రాజ్యమును పాలించుచున్న సుల్తాను కొంతకాలముక్రిందట మరణించగా ఆరోజున సుల్తానును యెన్నుకొనవలసిన దినమువచ్చెను. ఆదినమునందు మంత్రి సేనాధ్యక్షాది మహాజనులు సభామందిరమును అలంకరించి యుండగా పట్టపు యేనుగును అలంకరించి ఆయేనుగునకు కలశోదకము, పుష్పమాలను యిచ్చి — " ఓ కరిరాజమా! సుల్తానుపదవికి సామర్థ్యము గలవానిని నిర్ణయించవలసిన" దని జెప్పి యేనుగును విడిచిరి. ఆయేనుగు సభలో నున్న వారలను ఆదరను విడచి వారలను పురజనులను తనతొండముతో తొలగించుకొనుచు తిన్నగా గంగాతీరమునందుగల

మఱ్ఱిచెట్టు మొదటను గూర్చుండియున్న ఆతురసన్యాసియైన రామశర్మవద్దకువచ్చి కలశోదకమును శిరస్సునందుబోసి కంఠమునందు పుష్పమాలను వేసి అతనిని తనతొండముతో యెత్తి తన కుంభస్థలమునందు గూర్చుండబెట్టుకొని మంగళ వాయిద్యములు మ్రోగుచుండగా మంత్రివర్యాది పురజనులు తనవెంట వచ్చుచుండగా ఆ యేనుగు తిన్నగా నగరము లోనికివచ్చి సింహాసనమునందు అతనిని గూర్చుండబెట్టి యధావిధిగా అతనిని ఆశీర్వదించి ఆయేనుగు తనస్థానము నందు నిలచెను. ఆవింతను మంత్రివర్యాదులుజూచి ఆశ్చర్య మునుపొంది అతనినేసుల్తానుగా నిర్ణయించుకొని గ్రామము లందును, పురమునందును, రాజనగరులందును ప్రచారమగు నటులజేయించి తమఆచారములననుసరించిఅలంకారములను గొప్ప ఉత్సవాధులను విందులను జేయించుచుండిరి. మంత్రి వర్యాదులు సుల్తానును గౌరవించవలసిన విధముగా తమ ఆచారముప్రకారముగాసలాములనుజేసి తమ దేశభాషయైన మ్లేచ్ఛభాషను పలుకరించి నామధేయమును జెప్పవలసినదని కోరిరి. మ్లేచ్ఛవర్యాదులు మాట్లాడెడు మాటలను తన బుద్ధి కుశలతలను, సంస్కృతపదములు కలియుచుండుట వలనను తెలుసుకొని తాను సన్యాసకాలమునందుదాల్చిన శంకర రామానందస్వామి అని జెప్పెను. ఆ మాటలు మంత్రి వర్యాదులకు అర్థముగాక యేనుగువలన నిర్ణయించబడిన సుల్తానుగావున గజనీమహ్మదనిన్ని గజనీసుల్తాననిన్ని పిలు చుచు గజనీ మహమ్మదీయదేశమని తమదేశమును పిలువ వలయునని ఆజ్ఞలనుయిచ్చి అందరకు తెలియునటుల అన్ని

దేశములయందును దండోరా మూలమున తెలియబరచి తాము గజనీమహమ్మదని పిలుచుచు మహమ్మదీయ రాజ్యమును తమ మతానుసారముగా సుల్తానుజేత రాజ్యమును పాలింపజేయుచుండిరి. రామశర్మ జగనీమహమ్మదని పేరుతో రాజ్యమును పాలించుచు ఒకనాటి రాత్రికాలమునందు భార్యలను జూడవలయునని కోరికగలవాడై అంతఃపురమునకు వెళ్ళెను.

వెనుకటి సుల్తానునకు రెండువందల యేబదిమంది భార్యలుగలరు. వారి మతానుసారముగా సుల్తానుగా పరిపాలనముజేయువాడే వారలకుభర్తగా పరిగణింపజేయు ఆచారముగలదు. జగనీమహమ్మదుతమఅంతఃపురమునకువచ్చునని వార్తరాగానే వారలందరును అభ్యంగనాదులను జేసి శుచిర్భూతులై రంభాదులవలె అలంకరించుకొని తమభర్తకు యెదురుగావెళ్ళి తమమతానుసారముగా వందనాదిగౌరవములతో పెద్దభార్య గృహంబునకు తీసుకొనివచ్చి కూర్చుండబెట్టి సరససల్లాపములనుజేయుచు చందనకర్పూరాది తాంబూలములనుయిచ్చి తామును తమలపాకులు నమలుచు భర్తనోటినుండి తమలమును తాముదీసుకొని తినుచు శృంగారాది విలాసములతో మన్మదక్రీడావిలాసములతోను నూతన పురుషుడున్ను, మన్మధాకారుడున్ను, నూతన యవ్వనపురుషుడైన తమభర్తతో రాత్రులను తృటికాలములో గడపుచు గజనీమహమ్మదును కామినీ మోహాశక్తునిగాజేసి కొంతకాలమును ముహూర్తమాత్రముగా గడుపుచుండిరి. ఒకనాటి కాలమునందు గజనీమహ్మదు ఒంటరిగా పుష్పవనమునందు తిరుగుచు—“ నేను అచిరకాలముననే పరమేశ్వరుని కరుణవలన

ఈ మహమ్మదీయ మతాచారములను, బాషా గ్రంధములను గ్రహించి మతానుసారముగా రాజ్యమును పాలించుచుంటిని. గాని విశ్వేశ్వరుడు నాకు చాలా ద్రోహమునుజేసి ప్రమాదమున వారిని ముట్టుకొన్న యెడల ప్రాయశ్చిత్తమును జేసుకొనవలసిన మహమ్మదీయ వంశమునందుగలపి నాశ్రోత్రీయ వంశమును నిర్మూలనమును జేసెను. నేనుతటస్థముగానుండి మతమును కాపాడుకొనవచ్చునని తలంచినను ఈ మహమ్మదీయ వనితలు తాము నమలుచున్న తమలమును నానోటియందుపెట్టి నేను నమలుచున్న తమలమును తాముతిందురు. అందువలన నేను మతభ్రష్టుడను అగుటయేగాక కులద్రోహినై తల్లిదండ్రాదిపితృవర్గములవారికి శాశ్వితనరకకూపములందు పడవేసినవాడనైతిని. నేను మతభ్రష్టుడనగుటయేగాక పితృమాతృవర్గములవారికి తీరనిదుఃఖమును కలుగుజేసితి" నని విచారించుచుండగా రంధ్రాన్వేషణము జేయుచున్న రాక్షసులు ఆ అదనుకనిపెట్టి గజనీమహమ్మదునందు ఆవేశమై క్రూరములగు పనులను జేయించుచుండిరి.

ఒకనాటి కాలమునందు మహమ్మదు సభామందిరమునకువెళ్ళి మంత్రి, సేనాధ్యక్ష, సామంతాదులను జూచి, "ఓ అమాత్యాదులారా! మన మహమ్మదీయ మతమునకున్ను హిందువుల మతమునకున్ను సహజవైరముగదా వారు విగ్రహములను ఆరాధించెదరు. మనకు విగ్రహారాధన జేయువారలు వైరులే గావున భారతభూమియందుగల విగ్రహములను, లింగములనుమనసైనికులనుపంపించి పెరికించి తెప్పించి మనకోటలోపల పడవేయించవలసిన" దని జెప్పి

ఆజ్ఞాదులను జారీచేయించి తాను అంతఃపురమునకు వెళ్ళి అంతఃపుర కాంతలతో వినోదముగా కాలమును గడుపుచుండెను. "మతము విడచిన మానవుడున్ను, మబ్బువిడచిన యెండయున్ను క్రూరముగా నుండు" నని అర్యులు జెప్పియున్నారు. అవిధముగానే గజనీమహమ్మదు తనసైనికులకు ఆజ్ఞ యిచ్చి వున్నాడు" అని సూతముని జెప్పగానే శౌనకాది మహా మునులువిని—"సూతమునీంద్రా! తరువాత జరిగిన వృత్తాంతము జెప్పవలసిన" శౌనకాదులు కోరిరి.

## గజనీమహమ్మదునకు శ్రీ వేంకటేశ్వరస్వామి దర్శనము యిచ్చుట

"మహామునులారా! గజనీమహమ్మదు అజ్ఞననుసరించి సేనాధ్యక్షులు రథ గజ తురగ పదాదులను వెంటబెట్టుకొని హిందూదేశముమీాదకు హఠాత్తుగా వెళ్ళి దేవాలయములందు ప్రవేశించి విగ్రహాదులను, లింగములను ఊడబెరకి తెచ్చి కోటలో పడవేయుచుండిరి. ఈ విధముగా దెచ్చిన విగ్రహాములలో వేంకటేశ్వర విగ్రహము కూడా గలదు. మ్లేచ్ఛులు విగ్రహాదులను దేచ్చుటవలన దేవతలకు అర్చనాదులను జేయువారు గజనీదేశము వచ్చి మహమ్మదునకు వ్రాతమూలముగా విన్నపములను జేసుకొనుచుండిరి. ఈ విధముగా కొంత కాలము జరిగినపిమ్మట మహమ్మదునకు యుక్తవయస్సువచ్చిన అతిసౌందర్యముగల కుమార్తెగలదు. ఆమె అంతఃపురమును రాజసేవకులు బహు జాగరూకతతో కాపలాను కాయుచుండిరి. ఒకనాటి అర్ధరాత్రికాలమునందు వేంకటేశ్వరస్వామి

మానవరూపమును దాల్చికన్యాంతఃపురమునకువెళ్ళి ఆకన్య కనులేపి తనవృత్తాంతమును జెప్పి తానువచ్చుచుండునటుల అన్యులకు తెలియకుండ జాగ్రత్తగా నుండునటులజెప్పివెడలి పోయెను. ఇట్లు కొంతకాలము జరిగిన పిమ్మట ఒకనాడు కన్యాంతఃపురమునందు రాకుమార్తెతో పర పురుషుడు మాట్లాడుచుండుటనురక్షకభటులువినిఆ సంగతినిమహమ్మ దునకు జెప్పిరి. అంతఃపురరక్షకులు జెప్పినమాటలనుగజనీ మహమ్మదువిని కోపావేశముగలవాడై మంత్రివర్యాదులను వెంటబెట్టుకొని కన్యకయొక్క అంతఃపురమునకువచ్చి వర నుండిఖడ్గమునుదీసితనపుత్రికనుఅనేక విధములుగా–"నీసౌధ మునకు వచ్చిన పురుషుడెవ్వడో జెప్పవలసిన"దనిఅడిగెను. ఆకన్యక మారుపలుకనందున మహమ్మదు మితిమీరినఆగ్ర హము గలవాడై పుత్రికయొక్క కేశబంధములను బట్టుకొని కంఠమును తెగవేయుటకు ఖడ్గమునుయెత్తి నరకబోగా వేంకటేశ్వరస్వామియొక్క విగ్రహము మనిషివలె నడచివచ్చి మహమ్మదు యెత్తిన ఖడ్గమును బట్టుకొని–"ఓమహమ్మదూ! నీవునావలన బలవంతముగావరమును పొందిమతభ్రష్టుడవై రాజ్యమునుపొందిసుఖముగానుండక నీ స్వమతమునుపాడు జేయుచుంటివి. విగ్రహములను, దేవాలయములను పాడు చేయుచుంటివి, హిందూమతమును ద్వేషించి దూషింపు చుంటివి. నీకు బుద్ధిని జెప్పుటకు ప్రత్యక్షమైతిని.నీవుయెన్న డును హిందువులను బాధించక బుద్ధిని తెచ్చుకొని విగ్రహా రాధకులైన అర్చకులు నీదర్శనముకొరకు యిచ్చుటనే నివ సించివున్నారు. వారలకు వర్తమానములను జేసి వారిని

గౌరవించివారివిగ్రహములను, లింగములనుయిచ్చి "వారికి సంప్రోక్షణాది ఖర్చులనిచ్చి పంపించివేయుము " అనిజెప్పి ఆ విగ్రహముయధాస్థానమునకువెళ్ళినిలుచుండెను. ఈచిత్రమును అందరునుజూచిఆశ్చర్యముజెంది భగవంతునకువందనములుజేసి మహమ్మదునుజూచి–" ఓ సుల్తానూ! నీవు అదృష్టవంతుడవు. భగవంతుని ఆజ్ఞను శిరసావహించి వెంటనే అర్చకులరావించి వారి వారి విగ్రహములనిచ్చి పంపించివేయుము '' అని జెప్పిరి.

## గజనీమహమ్మదు వేంకటేశ్వరునకు తనకుమార్తెనిచ్చి గౌరవించి పంపుట

గజనీమహమ్మదు భగవంతుడు వేంకటేశ్వర రూపమున ప్రత్యక్షమైనందుకు సంతోషమునుపొంది తానుచేసిన తెలివి తక్కువపనులకున్ను, మతద్వేష కార్యములకున్ను చాలా కాలము విచారించి తనదర్శనముకొరకు నిరీక్షించియున్న ఆ యా గ్రామవాసులను, అర్చకులను రావించి వారివారి ఆచారములను, భగవంతునకు జరుగుచుండెడు రంగభోగాది వుత్సవములకుకావలసినఖర్చులను సంప్రోక్షణకుజరుగవలసిన ఖర్చులను వారి ఆచారాదులను తెలుసుకొని వారి విగ్రహ లింగాదులను, వారిఖర్చులకు యివ్వవలసినసొమ్మునుయిచ్చి గౌరవించి పంపించివేయగా వేంకటేశ్వరుని అర్చకులువచ్చి సుల్తానునుజూచి మహమ్మదునకుసలాములనుజేసి–"అయ్యా! మేము శ్రీ వేంకటేశ్వరస్వామిని పూజించుచుండెడి అర్చకులము, భక్తులము. మీరు అందరి విగ్రహాదులను యిచ్చి

ఖర్చులనుకూడా యిచ్చి పంపించివేసిరి. మావిగ్రహాదులను కూడా మాకు యిప్పించవలసిన” దన జెప్పిరి.

అర్చకులు జెప్పిన మాటలనువిని వేంకటేశ్వరునివిగ్రహమునకుజేయవలసినగౌరవాదులను గూర్చినభామందిరము నందుగల మంత్రివర్యాదులతో విచారించి శ్రీ వేంకటేశ్వరునకు పరిచర్యజేయుటకు తనకుమార్తెనుయిచ్చిసంప్రోక్షణాది ఖర్చులకులక్షవరహాలును, రాగ భోగ నిత్యోత్సవములకగు ఖర్చులకునాలుగుగ్రామములను, అనేకములగుసువర్ణాభరణములను, నానాస్త్రాభరణాదులను యిచ్చితనకుమార్తెకుగృహసంబంధమునకగు ఖర్చులను, రెండుగ్రామములను, రాజచిహ్నములను, గజ తురగ పదాదులను, అనేకవిధములగు గోవులను, గోగ్రాసభూములనుయిచ్చి అలయాదుల నిర్మాణాది మరమ్మత్తునకు కావలసిన విశేషధనమునుయిచ్చి వేంకటేశ్వరుని విగ్రహమును సువర్ణాలంకారమైన పల్లకీయందు గూర్చుండబెట్టి పంద్రెండుమంది నౌకరులను భగవంతుని పల్లకీని మోయుటకు నియమించి తనకుమార్తెను మరియొక అందలమునగూర్చుండ బెట్టితనసేనాధ్యక్షునితగు పరివారమునుసహాయముగానిచ్చి కొంతదూరమువరకువేంకటేశ్వరస్వామిని తనకుమార్తెను సాగనంపి తాను తిరుగా నగరమునకువచ్చి గజనీదేశమును మహమ్మదీయ మతానుసారముగా పరిపాలననుజేయుచు హిందువులను తనదేశమునకురప్పించిగొప్పఉద్యోగములనుయిచ్చుచు, తమదేశస్తులను హిందూదేశమునకు పంపించి వర్తకాదులను జేయించుచు హిందూవులుమహమ్మదీయులుసహోదరులనిగజనీమహమ్మదు

మహమ్మదీయులందరకు జెప్పుచు సుఖముగా రాజ్యమును పాలించుచుండెను.

## శ్రీ మహాలక్ష్మి వృత్తాంతము

శ్రీ మహాలక్ష్మి, భూదేవీ, అనిలాదేనిన్ని శ్రీ వేంకటేశ్వరుని విగ్రహమును మ్లేచ్ఛులు కాలబలమువలన పట్టుకొనిపోయినది లగాయతు వేంకటేశ్వరుని దర్శనము కొరకు ప్రార్థించుచుండగా కొంతకాలమునకు నారదమహాముని శ్రీ మహాలక్ష్మి సన్నిధికివచ్చి వందనము జేసి–" ఓ తల్లీ! జగన్మాతా! శ్రీమహాలక్ష్మి! నీకు కటాక్షమువచ్చిన నీభక్తులకు అష్టైశ్వర్యములను యిచ్చెదవు, నిన్ను దలచినను, స్మరించినను, పూజించినను మానవులకు దుఃఖములుగాని, మనో వ్యాధులుగాని లేక సిరిసంపదలలను యిచ్చెడు మహాతల్లివి. మహాదాతవు. నీవు ఎల్లప్పుడు శ్రీ మహావిష్ణుని హృదయమునందు నివసించి యుండుటవలననే శ్రీ మహావిష్ణువు నిత్యసంతోషియై ధైర్యసాహసాది జయసమృద్ధిగలిగి లోకములను రక్షించుటకును, పోషించుటకును తగినవాడై సర్వవ్యాపియై, భక్తవరదుడై యున్నాడు. ఓ తల్లీ! నీవు పరదేతవు. నీవే అనేకరూపములనుదాల్చి ఆ యా రూపములతో పూజింపబడుచు భక్తులకు కోరిన కోరికలు నెరవేర్చుచు అష్టైశ్వర్యములను యిచ్చుచుంటివి. అటువంటి మహాతల్లివి. నీకు తెలియని రహస్యములు ప్రపంచకమునందు లేనేలేవు. శ్రీ వేంకటేశ్వరస్వామి గజనీ మహమ్మదునకు ప్రత్యక్షమై వరములనుయిచ్చి మహమ్మదు

చేత పూజింపబడి మహావైభవముతో చతురంగ బలయుక్తుడై మహారాజ చిహ్నములతో మహమ్మదు కుమార్తెను తనకు పరిచారికిగా వెంటబెట్టుకొని వచ్చుచున్నాడు" అని నారద ముని జెప్పగానే శ్రీ మహాలక్ష్మివిని ఆశ్చర్యమున్ను, విచారమున్నుపొంది అన్యకాంతాసక్తులైన పురుషుల నమ్మరాదు" అని పలికి ఆగ్రహముగలదై శేషాద్రి పర్వతమునందు నిలువక శుకాశ్రమమునకువెళ్లి శుక మహాఋషిచేతనిర్మింపబడిన పద్మాకరములందు దాగుకొనివుండెను.

## శ్రీ వేంకటేశ్వరస్వామిని నారదముని మార్గమధ్యమమునందు దర్శించుట

నారదమహాముని శ్రీమహాలక్ష్మికి బీబీవృత్తాంతమును జెప్పి భూలోకమునకు సంచారము నిమిత్తము వెళ్ళుచుండగా మార్గమధ్యమునందు శ్రీ వేంకటేశ్వరస్వామి మహావైభవముతో వచ్చుచుండుటను జూచి యెదురుగావెళ్ళి వేంకటేశ్వరుని దర్శించి శ్రీ మహాలక్ష్మి వృత్తాంతమును జెప్పి శ్రీ స్వామిని శ్రీ శేషాద్రి పర్వతమునకు తీసుకొనివెళ్ళి సకల పరివారములనుఅందునివసించునటులజెప్పితగుపరివారమును బీబీని వెంటబెట్టుకొని శుకమహాఋషి ఆశ్రమమునకు వచ్చి శ్రీ దేవేంద్రాది దేవతలను, గగనభూపతినిరప్పించి శ్రీమహాలక్ష్మిని ప్రార్థించగా శ్రీ మహాలక్ష్మి సంతోషమునుపొంది పైకివచ్చి శ్రీ వేంకటేశ్వరునకు సమస్కరించి— "నాధా! నేను ఈ శుకాశ్రమమునందు నివసించియుండి మహాఋషుల చేతను, శ్రీ దేవేంద్రాది దేవతలచేతను, నాతండ్రిగారైన

గగనమహారాజుచేతను పూజింపబడుచు ఈ శుకాశ్రమమునకు అలవేల్పుల మంగాపురమని ప్రజలు జెప్పుకొని పూజింపు నటులజేయుమ నీ నామమునుజపించుచుందును. నీవు ప్రతి దినమునందును రాత్రికాలమునందు నాసన్నిధికివచ్చినావలన పూజాదులను పొందుచుండవలె" నని ప్రార్థించెను.

శ్రీ మహాలక్ష్మి జెప్పిన వాక్యములు శ్రీ దేవేంద్రాది దేవతలువిని సంతోషమునుపొంది శ్రీ వేంకటేశ్వరుని ప్రార్థించి శ్రీ మహాలక్ష్మిని (శ్రీ) అలవేల మంగాపురమును నిర్మించి శ్రీ అలవేలు మంగమాంబ యని నామముతో పూజింపబడుటకు అంగీకరించ వలసినదని కోరిరి. దేవతలు మహాఋషులున్ను శ్రీ మహాలక్ష్మి కోరిన కోరికను, ప్రార్థనలనువిని ఆనందమునుపొంది శుకాశ్రమమునందు శ్రీ అలవేలు మంగాపురమని పిలువబడుచు శ్రీ అలవేల్పుల మంగమాంబ యని పూజింపబడుటకు అంగీకరించితాను ప్రతిదినము మంగాపురము రాత్రిభాగమునందువచ్చి పూజింపబడుచుందుననిజెప్పి శ్రీ మహాలక్ష్మిని సంతోషపరచ దేవతాదులను వెంటబెట్టుకొని అన్నగారైన గోవిందరాజులవారి వద్దకువచ్చి గౌరవింపబడి బీబీని బీబీనాంచారమ్మను పేరుతో గోవిందరాజులవారి వద్దనుండి పూజింపబడుచుండునటుల అన్నగారితోజెప్పి బీబీ నాంచారమ్మనుజూచి–"ఓ కాంతా! నేను అలవేలు మంగాపురము ప్రతిదినము వచ్చుచుందును. అప్పుడునేను నీసన్నిధికి వచ్చి నీ క్షేమసమాచారములను తెలుసుకొందు" నని జెప్పి బీబీనాంచారమ్మను సమ్మతింపజేసి తాను దేవతలను మహాఋషులను వెంటబెట్టుకొని శేషాద్రికొండమీదకువచ్చి దేత

తలచేతను మహాఋషులచేతను, మానవులచేతను పూజింపబడుచు భక్తవత్సలుడనిన్ని, ప్రత్యక్షదైవమునిన్ని మూడు లోకములయందును ప్రఖ్యాతిగలవాడై దుష్టులను సంహరించుచు శిష్టులను రక్షించుచుండెను."

## శ్రీ పార్వతీ పరమేశ్వరుడు

"శౌనకాది మహామునులారా! శ్రీ పార్వతీ పరమేశ్వరుడు తేజోరాశియగుజ్వాలాలింగరూపమును ధరించి భూమండలమునందుంతటను లింగరూపమునప్రకాశించుచుండెను. వాటిలో ముఖ్యములగు కొన్ని ప్రదేశములందుగల లింగములనుజెప్పుచున్నాను వినుడు.

"పృధివ్యాపస్తేజో వాయు రాకాశాత్."

అనబడుపంచలింగరూపములు 1. కంచిలో పంచలింగరూపముగానున్ను, 2. జంబుకేశ్వరమునందుజలలింగరూపముగానును, 3. అరుణాచలమునందు తేజోలింగరూపముగానును, 4. కాళహస్తియందు వాయులింగరూపముగానున్ను, 5. చిదంబరమునందు ఆకాశ లింగరూపముగానున్ను ప్రకాశించుచుండెను. జ్యోతిర్లింగములుగా ప్రకాశించుచున్న ప్రదేశములను జెప్పెదను వినుడు.

శ్లో. సౌరాష్ట్రే సోమనాధం చ శ్రీశైలే మల్లికార్జునం
ఉజ్జయన్యాం మహాకాల ఓంకారే మమ లేశ్వరం
ప్రజ్వల్యాం వైధ్యనాధం చ ఢాకిన్యాం భీమశంకరం
సేతుబంధే తు రామేశం నాగేశం దారు కావనం

వారణాస్యాంతు విశ్వేశం త్ర్యయంబకం గౌతమీతటే
హిమాలయే తు కేదారం ఘృష్టేశం చ విశాలకే
ఏతానిజ్యోతిర్లింగాని సాయం|ప్రాతః పఠేన్నరః సర్వపాప
హారంచైవ సర్పవృశ్చిక చోరాది సర్వబాధా నివారణం.

శ్రీ పార్వతీ పరమేశ్వరుడు అయా తావులయందు ప్రకాశించుచు దుష్టులను సంహారించుచు భక్తులను రక్షించుచు మానవులను ధర్మమార్గమున నడచుకొనునటుల జేయుచు వైదిక ధర్మప్రకాశకుండై అభిషేకప్రియుండై ప్రపంచకము నంతను రక్షించుచుండెను,

శ్రీ పరబ్రహ్మ స్వరూపమైన పరదేవత మహామాయా ప్రకృతి రూపమున ప్రపంచకమునం దంతటను వ్యాపించి యుండి ఆ యా ప్రదేశములయందు విగ్రహరూపమున ప్రకాశించుచున్న ప్రదేశములను సూక్షముగా జెప్పుచున్నాను. శ్రీమహాలక్ష్మి జనార్ధనస్వామిచేత ప్రతిష్టింపబడిన వంగ దేశమునందుగలఆది దేవతయగుశ్రీమహాకాళిశత్రుభయంకర రూపమునుదాల్చి రాక్షసులను, దస్యులను సాధులనుబాధించెడి దుర్మార్గులను సంహరించుచు హిందూదేశమును సంరక్షణ జేయుచుండెను. యిదియునుగాకఅనేకప్రదేశముల, యందు శ్రీ పర దేవత అనేకరూపములతోను నామముల తోను ప్రకాశించుచుండెను.

## శ్రీ పరదేవత దాల్చిన నామములు

శ్లో. లంకాయాం శాంకరీదేవీ, 2. కామాక్షీ కంచికాపురీ.
ప్రద్యుమ్నే సింహలాదేవి, 4. చాముండే క్రౌంచ